మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL



ప్రచురణ: అనంతపురం సంపుటి:13 సంచిక : 240 మంగళవారం 27.02.2024 పేజీలు 4 వెల 2.00 సర్క్యులేటెడ్ బై . విజయవాడ. అనంతపురం. కర్నూలు. కడప. సత్యసాయి. అన్నమయ్య రాయచోటి. చిత్తూరు. తిరుపతి. నంద్యాల.

## ఇన్నేళ్లు సిఎంగా, ఎమ్మెల్యేగా బాబు

# చేసిందేమిటి?



కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా

అందరికీ సంక్షేమ పథకాలను అందచేశా

కుప్పంలో కృష్ణా బ్రాంచ్ కెనాల్ ప్రారంభం

బాబును భరించినందుకు

కుప్పం ప్రజలకు కృతజ్ఞతలు

శాంతిపురం సభలో సీఎం జగన్ వెల్లడి

చిత్తూరు,ఫిబ్రవరి26(మరోఉదయం):

మిగతా 3లో

## నేటి ప్రియాంక పర్యటన రద్దు

రెండు పతకాలు

### సిఎం చేతులమాదుగా ప్రారంభం



హైదరాబాద్,

ఫిబ్రవరి26మరోఉదయం:

తెలంగాణలో ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా.... చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆమె టూర్ అకస్మాత్తుగా అనివార్య కారణాలతో రద్దయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో ఇచ్చిన రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రెండు గ్యారంటీలను అమలుచేయనున్నారు.

## జగన్ పాలనలో ఎపి విధ్వంసం




కేసులు పెట్టి అరెస్ట్ చేయడమే పాలన

అభివృద్ధిని విస్మరించిన జగన్

అభినవ భస్మాసురుడు మన సిఎం

ఎపిని తిరిగి పట్టాలకు ఎక్కించే సత్తా టిడిపిదే

శ్రీకాకుళం రా..కదలిరా సభలో చంద్రబాబు

శ్రీకాకుళం,ఫిబ్రవరి26(మరోఉదయం):

## రైల్వేల అభివృద్ధితో

# ప్రజల ఉన్నతి

దేశవ్యాప్తంగా రైల్వేల ఆధునీకరణకు

ప్రధాని మోడీ శ్రీకారం

హైదరాబాద్ కార్యక్రమంలో

పాల్గొన్న గవర్నర్,

డిప్యూటి సిఎం

హైదరాబాద్/

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26మరోఉదయం:



రైల్వేను అభివృద్ధి చేస్తే.. అది ప్రజల ఉన్నతికి దోహదపడుతుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 'అమృత్ భారత్ స్టేషన్' పథకం కింద రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో 15 రైల్వేస్టేషన్లను రూ.230 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. బేగంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు విమానాల మాదిరిగా దూసుకుపోతున్నాయని గవర్నర్ అన్నారు. మన రాష్ట్రానికి పలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు వచ్చాయని, భవిష్యత్‌లో మరిన్ని వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటం శుభపరిణామం అని తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం కానుకగా ఇస్తుందని ఆశిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. దీనిపై రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వంటి వారు చొరవచూపాలని కోరారు. దేశం నలుమూలలను కలుపుతున్న అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థ రైల్వే అని, తక్కువ ధరతో ఎక్కువ దూరం ప్రయాణించవచ్చన్నారు. రైల్వే శాఖకు పూర్తి సహాయ సహకారాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మోదీ అంటే అభివృద్ధికి మారు పేరు అని రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ల అభివృద్ధికి, మౌలిక సదుపాయాలకు కేంద్రం భారీ ఎత్తున ఖర్చు చేస్తుందన్నారు.

# రమణ దీక్షితులుపై వేటు

9వేల మందికి జీతాలు పెంపు

ఏటా ఫిబ్రవరి 24న

తిరుపతి ఆవిర్భావ దినోత్సవం

జయవిజయుల ద్వారాలకు

తాపడం కోసం 1.69కోట్లు

నడకదారిలో వీనులవిందుగా

నిత్య సంకీర్తార్చన

టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలు

తిరుమల,ఫిబ్రవరి26మరోఉదయం:

మిగతా 2 లో



## ఎపిలో ఇందిరమ్మ అభయం

ఇంటికో ఐదువేలు పంచుతాం

ఇదే తమ మొదటి గ్యారెంటీ

ప్రత్యేకహోదాకు

మోకాలడ్డిన బాబు, జగన్

కేంద్రం మెడలు వంచడంలో ఇద్దరూ విఫలం

అనంత సభలో

వైఎస్ షర్మిల విమర్శలు

అనంతపురం,

ఫిబ్రవరి26(మరోఉదయం):



మిగతా 3 లో

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## ఉద్యోగాల పేరుతో పాలకుల వంచన !

ప్రజలను మోసం అధికారం వెలగబెట్టడంలో అందరూ అందదే. ఒకిరిని మించి ఒకరు హామీలు గుప్పించి మోసాలకు పాల్పడుతున్నారు. రాజకీయాల్లో అధికారం కోసం,పదవులు కోసం ఎంతకైనా తెగిస్తారని మన పాలకులు రుజువు చేస్తున్నారు. కేంద్రంలోని మోడీ మొదలు రాష్ట్రాల్లో అధికారం వెలగబెడుతున్న సిఎంలు కూడా ఇందుకు అతీతం కాదు. తెలంగాణలో అడ్డంగా,నిలువుగా కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారు. లక్షా40వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. పేపర్ లీకేజీలతో ఉద్యోగాలే భర్తీ చేయకున్నా అంతకు ముందు ఉద్యోగాలు భర్తీ చేశామని కుటుంబమంతా బుకాయించింది. బాకా పత్రికలు నిజమేనని రాశాయి. అడ్డంగా దోచుకుని రాజకీయంగా అధికారం కోల్పోవడంతో ఇప్పుడు తట్టుకోలేకపోతున్నది. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని దుస్థితిలో ఎదురుదాడికి దిగుతోంది. ఇకపోతే ఎపిలో కూడా జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను, ఉద్యోగులను కూడా మోసం చేసింది. మొన్నటికి మొన్న డిఎస్సీ ప్రకటించి..అదికూడా అందని ద్రాక్షగా చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే పాలకులు అనేక విధాలుగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రజలను మోసం చేయడం, వంచించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజానికి మంచిపనులు చేసివుంటే ప్రజలు నేరుగా ఓటేస్తారు. ఇదే ప్రభుత్వం కావాలని కోరుకుంటారు. కానీ అధికారం, అరాచకం,రాజకీయం, బంధుప్రీతి, అవినీతి కలగవడం వల్ల ప్రజల సంక్షేమం కనిపించడం లేదు. లక్ష్యం లేని పాలన సాగిస్తున్నారు. ఇందుకు ఎవరు కూడా అతీతులు కాదు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ఏలుబడిలో నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఉపాధది కరువయ్యింది. బతకడమెలా అన్న ఆందోళన కలుగుతోంది. ధరలు దాడి చేస్తున్నాయి. ఇటీవల వెలువడ్డ లక్నో ఐఐఎం నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. జాతీయ శాంపిల్ సర్వే, ఉద్యోగ నిరుద్యోగ సర్వే, పీరియాడిక్ లేబర్ నివేదికల గణాంకాలను మథించి, ఉద్యోగ కల్పనలో మోడీ ప్రభుత్వం చేతులెత్తేసిన వైనాన్ని ఈ పరిశోధన తేటతెల్లం చేసింది. దేశంలో ప్రతిఏటా పట్టభద్రులు పెరుగుతున్నా అందుకు తగ్గట్టు ఉద్యోగ కల్పన జరగలేదని, పైగా అది నానాటికీ తీసికట్టుగా తయారవుతుందని ఈ నివేదిక పేర్కొంది. ఈ తాజా అధ్యయనం ఒక్కటే కాదు; గత కొన్నేళ్లుగా దేశంలో ఏ గణాంక సంస్థ సర్వే చూసినా పాలకుల 'అభివృద్ధి' కబుర్లలోని డొల్లతనం బట్టబయలు అవుతుంది. ఉద్యోగం అంటే ఒక కుటుంబానికి శాశ్వతమైన భరోసా. పౌరుల, తద్వారా దేశం స్థిరమైన భవిష్యత్తుకు బాసట. కానీ, ఉదార ఆర్థిక విధానాలు ముమ్మరంగా అమలవ్వటం మొదలయ్యాక ఈ నమ్మకానికి గండి పడిందిచేకూరుస్తూ కోట్లాది మంది సామాన్యులూ అరకొర వేతనాలతో, భద్రత లేని కొలువులతో దినదిన గండంగా బతుకునీడ్చే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వరంగంలోనూ, ప్రయివేటురంగంలోనూ తీవ్రమైన ఉద్యోగ అభద్రత నెలకొంది. పాలకులు పెద్ద పెద్ద కార్పొరేట్ల కంపెనీలకు వేల కోట్ల రాయితీలను కట్టబెట్టి, స్థానికంగా ఎక్కువ ఉపాధిని కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఎండగట్టారు. పేరుకు మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా అంటూ అట్టహాసం చేసినప్పటికీ– గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగింది. 20–34 ఏళ్ల వయసు గల యువతలో నిరుద్యోగిత పెరగటంపై నెల క్రితం వెల్లడైన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సిఎంఐఇ నివేదిక కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 2019తో పోలిస్తే మన జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. కానీ, ఆ మేరకు ఉద్యోగ కల్పన పెరగలేదు. సంపద కొంతమంది దగ్గరే పోగు పడుతూ ఉండడం వల్ల, అన్ని రంగాల్లోనూ గుత్తాధిపత్యం చోటు చేసుకుంటూ ఉండడం వల్లా– దేశం ఎదుర్కొంటున్న వైపరీత్యం ఇది. ఒకపక్క ఆర్థిక వృద్ధి కనపడుతున్నా, మరోపక్క అది ఉద్యోగ సృష్టికి దోహదపడకపోవడం

ఈ ఉదార ఆర్థిక విధానాల తాత్పర్యం. ఉద్యోగ కల్పన పేరుతో బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అనేక రాయితీలూ, ప్రోత్సాహకాలూ కల్పిస్తోంది. కానీ, ఆ మేరకు వారు ఉపాధి అవకాశాలను సృష్టించటం లేదు. ప్రభుత్వం వివిధ రంగాల్లో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ఆ పనికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేసింది. పైగా వేలాదిమందికి ఉద్యోగ భద్రతను కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నీరుగార్చటం, కార్పొరేట్లకు కట్టబెట్టటం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతోంది. ఉన్న ఉద్యోగాలకు దారుణంగా కోత పెడుతోంది. ఈ వాస్తవాలను ప్రజలూ, నిరుద్యోగ యువతీ యువకులూ గ్రహించి ఇప్పుడు ఓటేయాల్సి ఉంది. ఎన్నికల వేళ మరోమారు దగా చేయడానికి వస్తున్న అధికారంల వెలగబెడుతున్న పార్టీలను, గతంలో వెలగబెట్టిన పార్టీలను నిఅదీయాలి. లేకుంటే మోసం పోవం ఖాయం.

దేశంలో 1987 నుంచి 2005 వరకూ ఎంతోకొంత ఉద్యోగ కల్పన ఉండేది. ఆ తరువాత తిరోగమనం మొదలైందని ఈ నివేదిక పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం 2021 నాటికి దేశంలో 55.61 కోట్ల మంది ఉద్యోగులు ఉండగా, అందులో 30 కోట్ల 52 లక్షల మంది అంటే 54.9 శాతానికి పైగా తమకు తాము సొంతంగా బతుకు తెరువు వెతుక్కున్న వారే! వ్యాపారం చేస్తున్నవారు, చిన్నదో పెద్దదో స్వయం ఉపాధి ఉన్నవారూ ఈ ఉద్యోగ లెక్కల్లో ఉన్నారు. మిగతా వారిలో 12. 67 కోట్లమంది అంటే 22.8 శాతం మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు. మిగతా 12.5 కోట్ల మందీ 22.3 శాతం ఏ భద్రతా లేని క్యాజువల్ ఉద్యోగులు! ప్రజలకు స్థిరమైన ఉద్యోగ ఉపాధులు సమకూరినప్పుడే కొనుగోలు శక్తి పెరుగుతుంది. కానీ, మోడీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగూ వేయకుండానే యువతను వంచిస్తోంది. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యం కావాలి.

మొదటి పేజీ తరువాయి

# రమణ దీక్షితులుపై వేటు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై పాలకమండలి వేటువేసింది. టీటీడీ నుంచి ఆయనను తప్పిస్తున్నట్లు ప్రకటించింది. టీటీడీ పాలక మండలి సమావేశం భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశం అనంతరం టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. టీటీడీ, ప్రభుత్వం, అహౌబిలం మఠం, అర్చకులు, జీయ్యర్లపై రమణ దీక్షితులు తీవ్ర వ్యాఖ్యలు చేశారని చైర్మన్ చెప్పారు. రమణ దీక్షితులు వ్యాఖ్యలపై సోమవారం జరిగిన పాలకమండలి సమావేశంలో చర్చ జరిగిందని తెలిపారు. టీటీడీపై రమణ దీక్షితులు చేసిన వ్యాఖ్యల తీవ్రతపై చర్చించిన సభ్యులు.. ఆయనపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. పాలకమండలి నిర్ణయం మేరకు దీక్షితులను టీటీడీ నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చైర్మన్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలాగే పలు నిర్ణయాలను వెల్లడించారు. ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరు రోజుల క్రితం రమణదీక్షితులు నీచాతినీచమైన ఆరోపణలు చేశారని, టీటీడీ అధికారులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అహోబిలం మఠం, టీటీడీ జీయర్‌లపై నిరాధార నిందలు వేశారని, దీంతో రమణ దీక్షితులును ఉద్యోగం నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాగా, దేవస్థానం ఉద్యోగులకు బోర్డు శుభవార్త చెప్పింది. 4736 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, 4200 కార్పొరేషన్ ఉద్యోగులతో కలిపి 9వేల మందికి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.టీటీడీ పాలకమండలి నిర్ణయాలు..టీటీడీలో వివిధ విభాగాలలో అన్‌స్కిల్డ్, సెమిస్కిల్డ్, స్కిల్డ్, హైలీస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9 వేల మందికి వేతనాలు పెంచేందుకు బోర్డు నిర్ణయం తీసుకుంది. గాలిగోపురం, 7వ మైలు శ్రీ ఆంజనేయస్వామివారి విగ్రహం, మోకాళ్లమిట్ట వద్ద భక్తులకు స్వామివారి గానామృతాన్ని వీనులవిందుగా వినిపించేందుకు 'నిత్య సంకీర్తనార్చన' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయయించారు. శ్రీవారి ఆలయంలో ద్వారపాలకు లైన జయవిజయుల విగ్రహాలు ఉండే తలుపులు అరిగిపోయిన నేపథ్యంలో రూ.1.69 కోట్లతో నూతనంగా బంగారు తాపడంతో తలుపులు ఏర్పాటుకు బోర్డు ఆమోదం తెలిపింది. గత బోర్డులో భక్తులకు శ్రీవారి వివాహకానుకగా వివిధ డిజైన్లలో మంగళ సూత్రాలు, లక్ష్మీకాసులు 4 గ్రా., 5 గ్రా., 10 గ్రా. వంటి 7 డిజైన్లలో తయారు చేసేందుకు తీసుకున్న నిర్ణయం మేరకు రూ.4 కోట్లతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాల తయారీ సంస్థలకు అనుమతి మంజూరుకు ఆమోదం ఇచ్చింది. హిందూ సనాతన ధర్మాన్ని దశదిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా టీటీడీ ఇటీవల తిరుమలలో నిర్వహించిన సనాతన ధార్మిక సదస్సులో దేశ వ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు ఇచ్చిన సలహాలు, సూచనలను బోర్డు ఆమోదించడమైనది.టీటీడీ అటవీ విభాగంలో విధులు నిర్వహిస్తూ శ్రీ లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌లో ఉన్న ఉద్యోగులను తిరిగి వారి సొసైటిలకు బదిలీ చేసి, వారి వేతనాలు పెంచి, బస్సు పాసులు ఇచ్చేందుకు ఆమోదం ఇచ్చింది. వడమాలపేట పాదిరేడు అరణ్యం వద్ద టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన ఇళ్లస్థలాల లేఔట్ మరియు ఇతర అభివృద్ధి చార్జీలకు సంబంధించి రూ.8.16 కోట్లు తుడాకు చెల్లించేందుకు ఆమోదం. ఈ మొత్తాన్ని టీటీడీ ఉద్యోగులు తిరిగి టీటీడీకి చెల్లిస్తారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రూ.3.89 కోట్లతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అత్యంత సుందరంగా లైటింగ్ ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు. అలిపిరి వద్దగల సప్త గోప్రదక్షిణ మందిరంలో గత ఏడాది నవంబరు 23వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ హోమానికి భక్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్ నుండి రూ.4.12 కోట్లతో శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదం. ఇందుకోసం టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ శేఖర్‌రెడ్డి రూ.1.38 కోట్లు విరాళంగా అందించేందుకు ముందుకువచ్చారు. శ్రీలంకలోని కొలంబో సమీపంలో గల శ్రీ మయూరపతి, శ్రీ భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు శ్రీ సుందరలింగం, అక్కడి పుట్టాలం జిల్లాలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ నిర్మాణానికి అవసరమైన సలహాలు, సూచనలు టీటీడీ ఇస్తుంది. అదేవిధంగా శ్రీలంకలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. తిరుమలలో రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో లడ్డూప్రసాదాల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా మరో 15 మంది పోటు సూపర్‌వైజర్ల పోస్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి ఆమోదం తెలిపింది. తిరుమల సప్తగిరి విశ్రాంతి భవనంలోని 1, 4వ బ్లాకుల ఆధునీకరణకు రూ.3.19 కోట్లు మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తిరుమలలోని పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార మరియు ఇతర ప్రాంతాల్లోని 682 మోటార్ పంపు సెట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు రూ.3.15 కోట్లు మంజూరు చేసేందుకు ఆమోదం ఇచ్చింది. తిరుమలలో వివిధ ప్రాంతాల్లో ఉన్న అతిధి భవనాలు, పీఏసీలలో ఎఫ్‌ఎంఎస్ సేవలను మరో మూడు సంవత్సరాలు పొడిగించాలని నిర్ణయం. తిరుపతిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవ మూర్తులకు నూతన బంగారు కవచాల తయారీకి ఆమోదం. అదేవిధంగా రూ.15 లక్షలతో రెండు తండ్లకు బంగారు మలాం వేసిన కాపర్ రేకులు ఏర్పాటు చేసేందుకు ఆమోదం. శ్రీ వేంకటేశ్వరస్వామివారి చెల్లిగా ప్రసిద్ధి చెందిన తిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో గతేడాది లాగే జాతర నిర్వహణకు రూ.50 లక్షలు మంజూరుకు ఆమోదం ఇచ్చింది. టీటీడీ ఆస్థాన సిద్దాంతి శ్రీ తంగిరాల వెంకటకృష్ణ పూర్ణప్రసాద్ సిద్దాంతి పదవీ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించేందుకు ఆమోదం. టీటీడీ గత ఏడాది జమ్మూలో నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి హెచ్‌ఆర్‌ఏని పెంచేందుకు ఆమోదం ఇచ్చారు. తిరుపతి హరే రామ హరే కృష్ణ రోడ్డులోని ఇన్‌కమ్ టాక్స్ గెస్ట్ హౌస్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో రూ.7.51 కోట్లతో నూతన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆమోదం.బాలబాలికల్లో ధార్మిక, నైతిక విలువలు పెంచడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో 98 లక్షలు కాపీలు ముద్రించేందుకు రూ.3.72 కోట్లు మంజూరుకు ఆమోదం. శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి జనరల్ ఆసుపత్రిలో మార్చి 1 నుండి జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, మానసిక వ్యాధులు, పీడియాట్రిక్స్ వంటి ప్రత్యేక విభాగాలతోపాటు జ్వరాలు, వాంతులు, విరేచనాలు లాంటి సాధారణ వ్యాధులకు కూడా ఇకపై ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న రోగులకు నగదురహిత వైద్యసేవలను అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, సొసైటీల్లోని సిబ్బందికి, వర్క్ కాంట్రాక్టు పరిధిలోని ఎఫ్ఎంఎస్, పారిశుద్ధ్య సిబ్బందికి తిరుమలలోని ఉద్యోగుల క్యాంటీన్‌లో రాయితీపై అల్పాహారం, భోజనం సదుపాయం కల్పించేందుకు ఆమోదం ఇచ్చారు. తిరుమలలోని ఎస్వీ ఎంప్లాయిస్ క్యాంటీన్‌లో వంటశాల మరియు భోజనశాల విస్తరణకు రూ.8.15 కోట్లు, అవసరమైన వంట సామగ్రి కొనుగోలుకు రూ.3 కోట్లు మంజూరుకు ఆమోదం అభించింది. అన్నప్రసాద విభాగంలో సూపర్‌వైజరీ పోస్టుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు ఆమోదం. కిందిస్థాయి పోస్టులను కార్పొరేషన్ లేదా ఔట్సోర్సింగ్ ద్వారా నియామకానికి ఆమోదం. లిపిరి కాలినడక మార్గంలోని గాలిగోపురం, శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం వద్దగల ముగ్గుబావుల ఆధునీకరణకు నిర్ణయం.తాళ్లపాకలో అన్నమయ్య కళామందిరం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం పాల్గొన్నారు.

## ఫీజుల పేరుతో ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తాం

### బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

**మరోఉదయం ప్రతినిధి కూకట్పల్లి**




ఫీజుల పేరుతోఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు ఇవ్వకుంటే కాలేజీలను ముట్టడిస్తామనిబీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగ కుమార్ యాదవ్ మాట్లాడుతు ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే కళాశాలల ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పరీక్షలను ఆరోగ్యవంతమైన వాతావరణంలో మానసిక ఒత్తిడి లేకుండా వ్రాసే విధంగా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని అన్నారు.

## కూకట్పల్లి కేరళ బస్సులో అట్టుకల్ పొంగల్ పండుగ...

**మరోఉదయం ప్రతినిధి,కూకట్పల్లి**

కూకట్పల్లి లోని దేవీనగర్ కేరళ కాలనీ లొ నివాసముంటున్న మలయాలిలు ప్రతి సంవత్సరం ఇదే మాసాన అట్టుకల్ పొంగల్ అనే పండుగను మహిళలు సాంప్రదాయభద్ధంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కూడా పండుగను ఘనంగా నిర్వహించారు.అరటిపండ్లతో బెల్లం, అన్నం, నెయ్యి లతో ప్రసాదమ్ తయారు చేసి, అన్నప్రాసదాలను ప్రతి ఒక్కరు స్వీకరిస్తారు. కూకట్పల్లి పోచమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవీనగర్ వాసులకు, కేరళ ప్రజలందరికి అట్టుకల్ పొంగల్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ కేరళ కాలనీ అధ్యక్షులు ఎం కె బాబు, నవోద్య, విజయ్ కుమార్, మంగళన్, అప్పచెన్, మేఘ, రమేష్, కాంగ్రెస్ నాయకులు, మేకల సుదర్శన్,మేకల రమేష్, యుగంధర్, నరేందర్ చున్ను పాషా, నయీమ్ మొహమ్మద్, కావేటి నాగార్జున, కృష్ణవేణి పాల్గొన్నారు.



## కూకట్ పల్లి నియోజకవర్గంలో విజయ సంకల్ప యాత్రకు ప్రజల నుండి విశేష ఆదరణ...

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యరావు.

**మరోఉదయం ప్రతినిధి,కూకట్పల్లి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ కూకట్పల్లి నియోజకవర్గం లో చేపట్టిన విజయ సంకల్పయాత్ర కు ప్రజల నుండి విశేషాదరణ లభించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్వానీ సూర్యరావు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ విజయం సాధించాలని, మోడీ 10 సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధి కోసం తీసుకువచ్చినటువంటి అనేక పథకాలను, చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయాలను, చట్టాలను ప్రజలకు తెలియజేస్తు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్నటువంటి విజయ సంకల్ప యాత్ర కూకట్ పల్లి నియోజకవర్గంలో కొనసాగిందన్నారు. జాతీయ నాయకుడు మధ్యప్రదేశ్ వ్యవహారాల ఇన్చార్జ్ మురళీధర్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథులుగా విచ్చేశారన్నారు. విజయ సంకల్ప యాత్రకు బ్రహ్మరథం పట్టిన కూకట్ పల్లి ప్రజలకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలంటే మళ్ళీ నరేంద్ర మోడీ రావాలని దేశం కోసం నిస్వార్ధంగా ప్రజాసేవ అనే తపస్సు చేస్తూ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపే ప్రయత్నంలో మనం కూడ వారితో కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేశమైనటువంటి భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసి ప్రతి హిందువుకు రక్షణగా భారతదేశం ఉందని భరోసా ఇస్తూ ప్రపంచ మానవాళిలో శాంతిని నెలకొల్పినటువంటి మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఒకటే నిర్ణయించుకున్నారని గల్లీలో ఎవరున్నా సరే ఢిల్లీలో మాత్రం మన నరేంద్ర మోడీ ఉండాలని వారికి మరో అవకాశం కల్పించాలని తెలియజేశారు. ఈ విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు, మన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




## కూకట్పల్లి దయార్గూడ శ్రీశ్రీశ్రీ అమ్మ దేవాలయం పునర్ నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణారావు శంకుస్థాపన

**మరోఉదయం ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్పల్లి డివిజన్ దయారగూడలో గల శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తారమ్మ దేవాలయం పునర్నిర్మానంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. త్వరలో ఆలయాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# జగన్ పాలనలో ఎపి విధ్వంసం

గతంలో పనిచేసిన అనుభవం, అబివృద్ధి చేసే దక్షత ఉన్నందున జగన్‌తో ధ్వంసం అయిన ఎపిని పునరుద్ధరిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. ఎపిని విధ్వంసం చేసిన జగన్ కారణంగా అన్నివర్గాలు, రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. శ్రీకాకుళంలో సోమవారం నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో అందరూ బాధితులేనని, అందులో తానూ ఉన్నానని అన్నారు. సీఎం జగన్ పాలనలో పేదలు నిరుపేదలు అయ్యారని.. ఆ పార్టీ నేతలు మాత్రం ధనవంతులయ్యారని మండిపడ్డారు. నమ్మి ఓటు వేసిన ప్రజలను జగన్ నిలువునా ముంచేశారని ధ్వజమెత్తారు. 'ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కు మళ్లింది. టీడీపీ హయాంలో 2029 విజన్ రూపొందించాం. 2019లో తాము అధికారంలోకి వచ్చి ఉంటే ఎక్కువ ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ ఉండేది.' అని చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌కు దీటుగా అమరావతిని నిర్మించి ఆదాయం సకూర్చాలని చూశామని అన్నారు. కానీ జగన్ అమరావతిని కూడా అడ్డుకున్నారని అన్నారు. వైసీపీ హయాంలో తనతో సహా టీడీపీ నేతలందిరిపైనా అక్రమ కేసులు బనాయించారని చంద్రబాబు మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో కీలక నేతలైన అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు వంటి నేతలపైనా ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. 'ఒక్క ఛాన్స్ అంటూ అడగ్గా.. నమ్మి ఓటేసిన ప్రజల్ని సీఎం జగన్ మోసం చేశారు. ఇప్పుడు మీ ఓటుతో వారికి తగిన బుద్ధి చెప్పాలి. భస్మాసురుడిలా జగన్ ప్రజల నెత్తిన చేయి పెట్టారు. ఓటుతో కలియుగ భస్మాసురుడిని అంతం చేయాలి.' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన గెలుపు ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కరెంట్ ఛార్జీలు సహా అన్నింటి ధరలు పెంచి, ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్.. పేదల వ్యక్తి ఎలా అవుతారని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. కరెంట్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పారు. అలాగే, యువతకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. అవసరమైతే వర్క్ షాప్స్ ఏర్పాటు చేస్తామని వివరించారు. సూపర్ 6 హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా బలహీనవర్గాలు ఉన్నాయని.. ఆర్థికంగా, సామాజికంగా వారిని ఆదుకోవడం టీడీపీ - జనసేన ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'బలహీన వర్గాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. మత్స్యకారుల సమస్యలపై అధ్యయనం చేసి డిక్లరేషన్ ప్రకటిస్తాం. చెత్తపన్నును ఎత్తేస్తాం. రైతులకు సబ్సిడీలు అందజేస్తాం. సుజల స్రవంతి ప్రాజెక్ట్ వస్తే ఈ ప్రాంతానికి నీళ్ల సమస్య ఉండదు. కానీ, వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. మేము అధికారంలోకి వస్తే ప్రాజెక్ట్ ద్వారా ఉత్తరాంధ్ర నీటి సమస్యను తీరుస్తాం. వంశధార - నాగావళి నదులను అనుసంధానం చేస్తాం. పలాసలో ఢిపెన్స్ కోచింగ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తాం. నరసన్నపేట పరిధిలోని బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, కామేశ్వరపేట వద్ద రైతులు ఆశిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును, పలాస - కాశీబుగ్గ రైల్వే ÷÷-ల ఓవర్ ను పూర్తి చేస్తాం. విశాఖను గంజాయి, నేరాలకు రాజధానిగా మార్చారు. సీఎం జగన్ కు ఉత్తరాంధ్రపై ప్రేమ లేదు. విశాఖలో రూ.40 వేల కోట్ల భూములు కొట్టేశారు. విశాఖకు వచ్చిన అన్నీ కంపెనీలు పారిపోయాయి. రోడ్లపై గుంతల వల్ల 27 మంది మృతి చెందారు. అయినా, వారికి సంపాదనపై తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదు.' అని చంద్రబాబు ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలో ఎక్కువగా బలహీన వర్గాలు ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా వారిని ఆదుకోవడం మా ప్రభుత్వం బాధ్యత. వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. మత్స్యకారుల సమస్యలపై అధ్యయనం చేసి డిక్లరేషన్ ప్రకటిస్తాం. చెత్త పన్నును ఎత్తివేస్తాం. రైతులకు సబ్సిడీలు అందజేస్తాం. పెట్రోలు ధరలను నియంత్రిస్తాం. ఉత్తరాంధ్రకి సాగునీటి ప్రాజెక్టులు చాలా ముఖ్యం. సుజల స్రవంతి ప్రాజెక్టు వస్తే ఉత్తరాంధ్రకు నీళ్ల సమస్య ఉండదు. కానీ, వైకాపా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. భస్మాసురుడిలా ప్రజల నెత్తిన జగన్ చేయిపెట్టారు. ఓటుతో కలియుగ భస్మాసురుడిని అంతం చేయాలన్నారు. విశాఖను గంజాయి, నేరాలకు రాజధానిగా మార్చారు. జగన్‌కు ఉత్తరాంధ్రపై ప్రేమ లేదు.. ఇక్కడి భూములపైనే ప్రేమ. విశాఖలో రూ.40వేల కోట్ల భూములు కొట్టేశారు. విశాఖకు వచ్చిన అన్ని కంపెనీలు పారిపోయాయి. పాత్రుని వలసలో భూముల్ని బినామీ పేర్లతో రాయించుకొని, తిరిగి ఆ భూముల్నే ప్రభుత్వానికి అప్పగించి రూ. కోట్లు దండుకున్నాడు ఇక్కడి వైకాపా నేత. రోడ్లపై గుంతల వల్ల 27 మంది మృతి చెందారు. అయినా వారికి సంపాదనపై తప్ప అభివృద్ధిపై శ్రద్ధ లేదు. వంశధార-నాగావళి నదులను అనుసంధానం చేస్తాం. జీడిపిక్క రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. పలాసలో డిఫెన్స్ కోచింగ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తాం. నర్సన్నపేట పరిధిలోని బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, కామేశ్వరపేట వద్ద రైతులు ఆశిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును, పలాస-కాశిబుగ్గ రైల్వే ÷÷-లఓల్గ÷వర్‌ను పూర్తి చేస్తాం'అని చంద్రబాబు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎపిలో ఇందిరమ్మ అభయం

వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ మొదటి గ్యారంటీ ప్రకటించింది. 'ఇందిరమ్మ అభయం' పేరుతో మొదటి గ్యారెంటీని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళా పేరు మీదనే చెక్కు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతపురం పట్టణంలో ఏపీసీసీ నిర్వహించిన 'న్యాయ సాధన సభ' భారీ బహిరంగ సభలో ఆమె ఈ ప్రకటన చేశారు. అలాగే ఎపికి ప్రత్యేకహోదా తేవడంలో బాబు, జగన్ ఇద్దరూ విఫలం అయ్యారని మండిపడ్డారు. ఈ ఇద్దరి వల్లనే పదేళ్లు అయినా ప్రత్యేకహోదా లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి పునాదులు వేసింది. మెట్టు మెట్టు కట్టుకుంటూ నిర్మాణం చేసింది. ఇదే కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం కోసం ఒక గ్యారెంటీ ఇస్తుంది. ఇంటింటికి రూ.5 వేలు. పేద కుటుంబాలు నిర్భయంగా బ్రతికే పథకం ఇది. పేదరికం నిర్మూలన కోసం ఇందిరమ్మ అభయం. అసమానతలు తొలగింపు కోసం ఈ నూతన ఆలోచన చేశాం. ప్రతి ఇంటికి అండగా నిలబడేది ఇందిరమ్మ అభయం. ప్రతి ఇంటికి మహిళ పేరుమీదే ఈ రూ.5 వేలు ఇస్తాం. కాంగ్రెస్ హయాంలో దివంగత వైఎస్సార్ ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేశారు. మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం. రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్లలో పది అడుగులు కూడా ముందుకు పడలేదు' అని వైఎస్ షర్మిల్ అన్నారు.మాజీ సీఎం చంద్రబాబు, ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డిపై వైఎస్ షర్మిల మండిపడ్డారు. వీరిద్దరి పాలనలో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ఈ 10 ఏళ్లలో పట్టుమని 10 కొత్త పరిశ్రమలు కూడా రాలేదని, పదేళ్లలో పట్టుమని 10 ఉద్యోగాలు కూడా రాలేదని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాలు వేగంగా అభివృద్ధిలో దూసుకు పోతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కు నెట్టిన ఘనత చంద్రబాబు, జగన్‌ది అని వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ' మొదటి 5 ఏళ్లు బాబు మోసం చేశాడు.. తర్వాత జగన్ అన్న మరో 5 ఏళ్లు మోసం చేశాడు. తిరుపతిలో నిలబడి మోదీ 10 ఏళ్లు హోదా ఇస్తామని చెప్పాడు. అదే వేదికగా చంద్రబాబు 15 ఏళ్లు కావాలని అడిగాడు. కానీ అధికారంలో వచ్చాక చంద్రబాబు హోదా విషయాన్ని మరిచిపోయారు. ప్రత్యేక హోదా కోసమే బీజేపీతో పొత్తు అని చెప్పారు. ప్రత్యేక హోదా ఆంధ్ర ప్రజల హక్కు అన్నారు. ప్రత్యేక హోదాతో రాష్టాన్ని నవ్యాంధ్ర, స్వర్ణాంధ్ర చేస్తా అన్నాడు. హోదా అవసరం అన్న నోటితోనే ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా అన్నారు. హోదా జగన్‌తో సాధ్యమని నమ్మితే అధికారం అనుభవిస్తూ ఒక్క ఉద్యమం చేయలేదు. హామీ ఇచ్చినట్టుగా ఎంపీలు రాజీనామాలు కూడా చేయలేదు. ఢిల్లీలో దీక్షలు చేయలేదు. కనీసం కేంద్రాన్ని ఏనాడూ బెదిరించలేదని జగన్, చంద్రబాబుపై వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి ప్రధాన కారణం ఓవైపు చంద్రబాబు అయితే, మరోపక్క వైఎస్ జగన్ అని ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఇద్దరూ కలిసి బీజేపీ మెడలు వంచి ఉండి ఉంటే.. ఈపాటికి ప్రత్యేక హోదా వచ్చుండేదని అన్నారు. ఊసరవెల్లి కూడా చంద్రబాబు వద్దే రంగులు మార్చడం నేర్చుకుందని వైఎస్ షర్మిల అన్నారు. సీఎం అయ్యాక చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ అన్నారని షర్మిల గుర్తు చేశారు. ఎవరైనా ప్రత్యేక హోదా కోసం నిరసనలు చేస్తే వారిపై కేసులు పెట్టి జైల్లోకి తోయించారని ఆరోపించారు.

ఆ రోజు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా కోసం ఎన్నో దీక్షలు, ధర్నాలు చేశారని షర్మిల గుర్తు చేశారు. ప్రత్యేక హోదా కోసం ఎంపీలు అందరం మూకుమ్మడి రాజీనామాలు చేద్దామని జగన్ పిలుపు ఇచ్చిన విషయాన్ని షర్మిల ప్రస్తావించారు. ప్రత్యేక హోదాను జగన్ తెస్తారని ప్రజలు నమ్మి ఓటేస్తే.. అధికారంలోకి వచ్చాక ఒక్కసారి అయినా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.' ప్రత్యేక హోదా కోసం జగన్ ఎప్పుడైనా ఢిల్లీలో ధర్నా చేశారా? ఇప్పుడున్న ఎంపీలతో మూకుమ్మడి రాజీనామాలు ఎందుకు చేయించలేదు? కనీసం బెదిరించలేదు? అటు చంద్రబాబు, ఇటు జగన్ ఇద్దరూ ప్రత్యేక హోదాను విస్మరించారు. ప్రత్యేక హోదా రానందునే ఏపీకి పరిశ్రమలు రాలేదు. అందుకే యువతకు ఉద్యోగాలు కూడా రాలేదు. చంద్రబాబు, వైఎస్ జగన్ ఇద్దరూ బీజేపీతో అంటకాగారు. ఆ పార్టీకి బానిసలుగా మారారు. బీజేపీకి మనకు ఏం ఇచ్చింది? మనకు ప్రత్యేక హోదా ఇచ్చి ఉంటే.. ఎలా పొత్తులు పెట్టుకున్నా అడిగేవారు కాదు. కానీ, ఏపీకి బీజేపీ అన్యాయం చేస్తున్నా కూడా ప్రశ్నించకపోగా.. అదే పార్టీతో పొత్తులు పెట్టుకుంటుంటే.. ప్రజలకు ద్రోహం చేస్తున్నట్లు కాదా? అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖర్గే, కెవిపి, రఘువీరా, శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా

## మాది మోడీ గ్యారెంటీ కాదు ఇందిరమ్మ అభయం ప్రకటనలో ఖర్గే

**అనంతపురం,ఫిబ్రవరి26(మరోఉదయం):**

కాంగ్రెస్ గ్యారెంటీ అంటే పక్కా అని, మోడీ గ్యారెంటీలాగా కాదని ఏపీలో ఇందిరమ్మ అభయం పేరుతో మొదటి గ్యారెంటీను ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ. 5 వేలు ఇచ్చేలా గ్యారెంటీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామన్నారు. సోమవారం నాడు అనంతపురం పట్టణంలో ఏపీ పీసీసీ న్యాయ సాధన సభ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభలో మల్లికార్జున్ ఖర్గే, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.... తాను ఇక్కడకు వచ్చింది శ్రీమంతుల కోసం కాదని.. ఆంధ్ర రాష్ట్రంలోని పేదలకు ఒక పథకం గురించి చెప్పడానికి తాను వచ్చానని తెలిపారు. ఇందిరమ్మ 'అభయం' గ్యారెంటీ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారెంటీ ఇచ్చిందంటే అమలు చేసి తీరిందని స్పష్టం చేశారు. 'ఈ గ్యారెంటీ మా గుండెల్లో ఉంటుందని .. మీ గుండెల్లో కూడా ఉండాలి' అని చెప్పారు. వైఎస్సార్ హయాంలో నేరుగా ప్రధాని, సోనియాలతో మాట్లాడే వారని.. నేరుగా తలుపు తట్టే వారని... రాష్ట్ర హక్కులను సాధించే వారని చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రులు మోదీనీ ఎన్ని సార్లు కలిశారు..? ఏపీకు ఏం తీసుకు వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే...ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. పోరాడుదాం... సాధిద్దామని.. ఈ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గత 10 ఏళుగా తీరని అన్యాయం జరిగిందని చెప్పారు. ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి కూడా ఆంధ్రకు రాలేదని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశం గర్వించే వైఎస్ రాజశేఖర్ లాంటి గొప్ప నాయకుడిని అందించిందని మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. మహానాయకుడు బిడ్డ వైఎస్ షర్మిలరెడ్డిని ఈ రాష్ట్రానికి సోనియాగాంధీ అధ్యక్షురాలిగా చేశారని చెప్పారు. షర్మిల న్యాయకత్వాన్ని బలపరుద్దామని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు కాంగ్రెస్ జపం చేస్తున్నారని.. దేశంలో కాంగ్రెస్ లేనే లేదని అంటున్నాడన్నారు. అలాంటప్పుడు తమ ప్రభుత్వాలను ఎందుకు కూలుస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు కొంటున్నారు..? అని నిలదీశారు. ఈ దేశంలో ఈ దేశ రాజ్యాంగానికి ముంపు ఉందన్నారు. మోదీ అనే నియంత పాలనలో దేశ పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. మోదీకి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుందని ఆరోపించారు. అందుకే ఏఐసీపీ అగ్రనేత రాహుల్ గాంధీ మీద తిట్ల దండకం, సోనియాగాంధీని కూడా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. చివరకు తనను కూడా వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు సూర్యుడిని కూడా తానే తెచ్చానని మోదీ చెబుతాడని ఎద్దేవా చేశారు. ఏపీకు ఒకనాడు షర్మిల ముఖ్యమంత్రిగా అవుతారని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నటికీ రైతుల పక్షం, పేదల పక్షం, మహిళల పక్షమేనని వివరించారు. మోదీ మాత్రం మన డబ్బులను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని విరుచుకుపడ్డారు. మోడీ కార్పొరేట్ పక్షమని.. ఈ దేశాన్ని మోసం చేస్తున్నారని మల్లికార్జున్ ఖర్గే దుయ్యబట్టారు. ఈ దేశంలో 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలని.. మోదీ ఎందుకు ఇవ్వలే?దని మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. ఏపీలో రెండు కోట్ల ఉద్యోగాలను కేంద్రం ప్రకటించాలని.. రాష్ట్రానికి ఉద్యోగాలు వచ్చాయా.. ? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఒక్క ఉద్యోగం రాకపోయినా మోదీకి జగన్ వంగి వంగి దండాలు పెడుతున్నారని దెప్పిపొడిచారు. ఈ దేశంలో మోదీ అన్ని రకాల పన్నులు వేశాడని అన్నారు. పెట్రోల్ ధరలు భారీగా పెంచాడని అన్నారు. ఆంధప్రదేశ్‌కి మోదీ ప్రత్యేక హోదా అంశాన్ని ఎగ్గొట్టారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకుండా అడ్డుకున్నారన్నారు. కనీసం నిధులు కూడా ఏపీకు ఇవ్వలేదని చెప్పారు. మోదీ అధికారంలోకి వస్తే విదేశాల్లో ఉన్న బ్లాక్‌మని తెస్తానని చెప్పారని.. తెచ్చారా అని నిలదీశారు. ఒకొక్కరికీ బ్యాంకులో రూ.15 లక్షలు వేస్తా అన్నారని.. ఒక్కరూపాయి కూడా ఈ దేశానికి ఎందుకు తేలేదని ప్రశ్నించారు. ఒక్కరి అకౌంట్‌లో అయినా కనీసం ఒక్క రూపాయి కూడా పడలేదని వివరించారు. రైతుల ఆదాయం రెండింతలు పెంచుతానని మోదీ అన్నారు...పెరిగిందా ? అని నిలదీశారు.

# తిరుమల సమస్యలను ప్రస్తావిస్తే వేటా

## రమణదీక్షితులు తొలగింపు అన్యాయం: లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి26(మరోఉదయం):**

తిరుమల ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై టీటీడీ వేటు వేయడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. నియంత పాలనలో నోరువిప్పడం నేరమే అంటూ విరుచుకుపడ్డారు. తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై వేటు వేయడం దారుణమన్నారు. కొండపై వైసీపీ నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణ దీక్షితులు నోటి నుండి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. చేసిన తప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణ దీక్షితులుపై కేసు పెట్టడం, అరెస్ట్ చెయ్యాలని చూడటం జగన్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. దేవుడి జోలికి వెళ్లిన వారు ఎవ్వరూ బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలోద్దు జగన్ అంటూ నారా లోకేష్ హెచ్చరించారు.

# ఇన్నేళ్లు సిఎంగా, ఎమ్మెల్యేగా బాబు చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి

కుప్పం ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని.. కులం, మతం, ప్రాంతం, పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమం అందించామని సీఎం జగన్ తెలిపారు. సోమవారం హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేసిన ఆయన.. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను జాతికి అంకితం చేశారు. కుప్పం ప్రజలకు తాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. '672 కిలోమీటర్లు దాటుకుని, 1600 అడుగులు పైకెక్కి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా కృష్ణమ్మ కుప్పంలోకి ప్రవేశించింది. చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. చంద్రబాబు హయాంలో దోచేసుకుని, దాచేసుకుని ఆనాటి ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తే.. ఈరోజు మీ అందరి ప్రభుత్వం దాన్ని సగర్వంగా పూర్తి చేసింది. మరో 2 రిజర్వాయర్లు ప్రారంభించేందుకు కూడా శ్రీకారం చుట్టాం. కుప్పంకే నీళ్లివ్వలేని చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేస్తారు.? ఇన్నేళ్లూ ఆయన్ను భరించిన కుప్పం ప్రజల సహనానికి నా జోహార్లు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు. 2 లక్షల మంది ప్రజలకు సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కల సాకారం చేసిందని సీఎం జగన్ తెలిపారు. 'చంద్రబాబు హయాంలో లాభాలు ఉన్న పనులు మాత్రమే చేశారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు 34 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. 14 ఏళ్లు సీఎంగా చేశారు. అయినా బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. కుప్పానికి కృష్ణమ్మ నీరు తెచ్చింది. కుప్పాన్ని మున్సిపాలిటీగా మార్చింది. రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ ఇచ్చింది ఎవరంటే.? మీ బిడ్డ జగన్ అని అన్నారు. చిత్తూరు డెయిరీని తెరిపించడమే కాకుండా, దేశంలో అతిపెద్ద సహకార సంఘం డెయిరీ అమూల్ ను తీసుకొచ్చి పలమనేరు పాడి రైతులందరికీ గిట్టుబాటు ధర అందించేలా ఏర్పాటు చేశాం. ఇదే చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మక సంస్థ వెల్లూరు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశాం. ఈ నియోజకవర్గంలోని అక్క చె÷-లలెమ్మల ఖాతాల్లో రూ.1400 కోట్లను జమ చేశాం.' అని జగన్ వివరించారు. ప్రజలకు మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. 'కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. భరత్ ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. ఆయన గెలిచిన తర్వాత మంత్రిని చేస్తాను. మీ బిడ్డను గెలిపిస్తేనే పేదవారికి మంచి జరుగుతుంది. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకు.?. ప్రజలను మోసం చేయడానికే ఆయన రంగుల మేనిఫెస్టోతో వస్తారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క స్కీమ్ అయినా ఉందా.?. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది' అంటూ జగన్ పిలుపునిచ్చారు.కుప్పంలోని శాంతిపురం సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. '2022లో కుప్పంకు వచ్చినప్పుడు కృష్ణా నీటిని తీసుకొస్తానని హామీ ఇచ్చాను. ఇప్పుడు కృష్ణా జలాలను సగర్వంగా కుప్పంకు తీసుకువచ్చాం. 672 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలు కుప్పం ప్రవేశించాయి. కుప్పం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేస్తామని చెప్పిన చేసి చూపించాం అని అన్నారు. కుప్పంలో కేవలం 31వేల మందికి మాత్రమే చంద్రబాబు పెన్షన్ ఇచ్చారు.మన ప్రభుత్వంలో రూ.3వేలకు పెన్షన్ పెంచి 45974 మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఇక్కడా లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్ అందిస్తున్నాం. కుప్పంలో 44640 మంది రైతులకు రూ.241 కోట్లు రైతు భరోసా ఇచ్చాం.ంద్రబాబు హయాంలో రైతు భరోసా అనే కార్యక్రమమే లేదు. చుప్పం నియోజకవర్గంలో 1400 మంది వలంటీర్లు సేవలు అందిస్తున్నారు. కుప్పంలో 76 విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశాం. పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశారు. వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్రంలో రూ.26వేల కోట్లు అందించాం. కుప్పంలో 44888 మహిళలకు రూ.172 కోట్లు ఇచ్చాం. కుప్పంలో 35951 మంది తల్లులకు జగనన్న అమ్మఒడి ఇచ్చాం. కుప్పంలో 15727 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. నెలలో మరో 15వేల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నాం. కుప్పంలో 93 శాతం ప్రజలకు మన ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. వైఎస్సార్ చేయూత ద్వారా 19921 మందికి రూ.85కోట్లు ఇచ్చాం. నిర్వీర్యమైన ఆరోగ్యశ్రీని పునరుజ్జీవింపచేశాం.

కుప్పంలో ఆరోగ్యశ్రీ ద్వారా 17552 మందికి ఆరోగ్య సేవలు అందించాం. కుప్పంలో కొత్తగా 108 వాహనాలను అందించాం. కుప్పానికి ఏమీ చేయని చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా అర్హుడేనా?. చంద్రగిరిలో మంత్రిగా ఉంటూ పోటీ చేసిన చంద్రబాబు చిత్తుగా ఓడారు. 35 ఏళ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కనీసం ఇల్లు కూడా కట్టుకోలేదు. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా?. 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా?. మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు?. కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. రంగాను హత్య చేయించింది చంద్రబాబే కదా. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తరఫున భరత్‌ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. భరత్ గెలిచిన తర్వాత మంత్రి చేస్తాం. కుప్పాన్ని ఇంకా అభివృద్ధి చేస్తాం అని అన్నారు. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు. సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసింది. కృష్ణా జలాల నిల్వ కోసం మరో రెండు ప్రాజెక్టలకు శ్రీకారం చుట్టాం. అందుకోసం పరిపాలనపరమైన అనుమతులు కూడా ఇచ్చాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతాం. ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నాం. 6300 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఈ 35 ఏళ్ల కాలంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. వెల్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరు జిల్లాకు రాకుండా చేసింది చంద్రబాబు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకు?' అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైకాపా కీలక సమావేశం

## పార్టీ శ్రేణులకు ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం

## శ్రేణులను ఉద్దేశించిన ప్రసంగించనున్న జగన్

**అమరావతి,ఫిబ్రవరి26(మరోఉదయం):**

ఎన్నికల వేళ ఇప్పటికే సిద్ధం సభలతో దూసుకెళ్తున్న సిఎం జగన్, పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు నేడు వారితో భేటీ కానున్నారు. రాష్ట్ర వ్యప్తంగా ఉన్న 2200 మంది వైసీపీ నేతలలో మంగళవారం మంగళగిరి సికే కన్వేన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎన్నికలకు ముందర క్షేత్రస్థాయి కేడర్‌తో ఆఖరి సమావేశం నిర్వహించేందుకు అధికారపక్షం వైఎస్సార్‌సీపీ సిద్ధం అయ్యింది. మండల, బూత్ లెవల్‌లో పని చేసే పార్టీ శ్రేణితో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు(కొత్త-పాత ఇన్‌ఛార్జిలు) ఈ సమావేశంలో పాల్గొననున్నారు. రేపటి కీలక సమావేశంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్‌లతో ముఖ్యమంత్రి సమావేశం అవనున్నారు. అసెంబ్లీ పరిశీలకులు, జేసీఎస్ కో ఆర్డినేటర్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ అసెంబ్లీ, మండల ఇంచార్జ్‌లతోనూ సమావేశంకానున్నారు. ఎన్నికల నిర్వహణ, కార్యాచరణకు సంభందించి ఈ సమావేశంలో నేతకు సీఎం జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గం నుంచి 10 నుంచి 12 మంది బూత్ ఆర్గనైజర్లకు ఆహ్వానం వెళ్లింది. సీఎం జగన్‌తో సమావేశం అనంతరం ఐప్యాక్ టీంతో ప్రత్యేక శిక్షణ ఉండనుంది. చాలా కాలం తరువాత సీఎం స్వయంగా నాయకులతో ఇంటరాక్ట్ అయ్యే సమావేశం ఇది. దీంతో సీటు మారిన, సీటు చిరిగిన ఎమ్మెల్యేలు అసంతృప్త స్వరాలు వినిపించకుండా జాగ్రత్తలు పడే అవకాశం ఉంది. అలాంటి వారిని బుజ్జగించేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. గత రెండు రోజులుగా వైసీపీ పూర్తిస్థాయి జాబితాపైనా సీఎం కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది. కసరత్తు తుదిదశకు చేరుకోవడంతో వారం పదిరోజుల్లో మొత్తం జాబితా వెల్లడికి సన్నాహకాలు జరుగుతున్నాయి. సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. ఈ సమావేశంలో.. ఎన్నికల్లో ఎలా పని చేయాలో కేడర్‌కు సీఎం జగన్ దిశానిర్దేశర చేస్తారని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఎప్పుడూ వైఎస్సార్‌సీపీ ప్రజల్లోనే ఉంది. ఎన్నికల కోసం గట్టి టీమ్‌ను సిద్ధం చేసుకున్నాం. కానీ, టీడీపీ-జనసేన అతుకుల బొంతగా ఉంది. ఆ రెండు పార్టీల్లోని అసంతృప్తులు మా పార్టీలోకి వస్తామంటున్నారు. అవకాశం ఉన్న చోట వాళ్లను చేర్చుకునే అంశం పరిశీలిస్తాం అని సజ్జల పేర్కొన్నారు.

మరో ఉదయం

# సినిమా వార్తలు



## దయచేసి నాపేరు వాడుకోకండి

**రాజకయీా నేతలకు**

**మోహన్‌బాబు సూచన**

నటుడు మోహన్‌బాబు ఎప్పుడూ ముక్కు సూటిగా ఉంటారు. నిర్మొమమాటంగా మాట్లాడు తారు. ఏ రాజకీయ పార్టీ వారైనా తన పేరును స్వప్రయోజనాల కోసం వాడుకోవద్దని సీనియర్ నటుడు ఎం.మోహన్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో తన పేరును రాజకీయంగా కొందరు వినియోగించు కుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మోహన్ బాబు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. 'మనం అనేక రకాల భా వా లున్న వ్యక్తుల ప్రపం చంలో జీవి స్తున్నాము. ఎవరి అభిప్రాయాలు వారివి. అది వారి వారి వ్యక్తిగతం. చేతనైతే నలుగురికి సాయ పడటంలోనే మనం దృష్టి పెట్టాలిగానీ సంబంధం లేని వారిని రాజకీయ పార్టీలలోకి వారి వారి అనుబంధం సంస్థల్లోకి తీసుకురావడం బాధా కరం. నాకు అండదండగా ఉన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ శాంతి సౌభ్రా తృత్వాన్ని వ్యాపింపజేయడంలో అందరూ బద్ధులై ఉందామని కోరు కుంటున్నాను. నా విజ్ఞప్తిని ఉల్లం ఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటాని హెచ్చ రిస్తున్నాను' అని మోహన్ బాబు లేఖలో పేర్కొ న్నారు.

## మారిషస్‌లో ఎంజాయ్ చేస్తున్న అనుపమ



టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్.తన కర్లీ హెయిర్‌తో, చబ్బీ లుక్స్‌తో టాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులు, ఫాలోవర్లను సంపాదించుకుంది. కార్తికేయ 2తో బ్లాక్ బస్టర్ హిట్టు ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ఇటీవలే ఈగల్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేస్తుంది. ఇక త్వరలో టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ.. షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి వెకేషన్‌కు చెక్కేసింది. తాజాగా మారిషస్ టూర్‌కు వెళ్లిన వీడియోను అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మారిషస్ అడవుల్లో రోప్ డైవింగ్, సైకిల్ తొక్కడం, కార్ రేస్, బోటింగ్, బీచ్‌లు సెలయేళ్ల వద్ద ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ సాహసాలు చేసింది. అంతేకాకుండా అడవిలో ఉన్న జంతువులను పలకరిస్తూ.. ప్రకృతిని ఆస్వాదించింది. తాజాగా ఈ అడ్వెంచర్‌నంతా వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## యానిమల్ విజయాన్ని ఎంజాయ్ చేయ లేకపోయా



'యానిమల్' సినిమా నటిగా కూడా రష్మికను మరో మెట్టుపైన నిలబెట్టింది. ఆ సినిమా సాధించిన విజయం కూడా సామాన్యమైన విజయం కాదు. దాదాపుగా వెయ్యికోట్ల రూపాయలు గ్రాస్ వసూళ్లను రాబట్టింది. బాలీవుడ్‌లో విజయాలను అందుకోవడం చాలామంది హీరోయిన్ల కల. మరి ఆ కల నిజమైనా.. ఆ ఆనందాన్ని ఆస్వాదించలేకపోవడంపై రష్మిక ఇటీవల సోషల్‌మీడియాలో మాట్లాడింది. ' మా 'యానిమల్' పై ప్రశంసలు కురిశాయి. డబ్బులు కూడా అంతకంటే బాగా కురిశాయి. అయితే.. ఆ విజయాన్ని ఎంజాయ్ చేయలేకపోయాను. కనీసం ప్రమోషన్స్‌లో కూడా ఎక్కువగా పాల్గొనలేకపోయాను. దానికి కారణం ఒప్పకున్న ప్రాజెక్ట్‌లే. నేను చేస్తున్న సినిమాలన్నీ ప్రతిష్టాత్మకమైనవే. ఆ సినిమాల షూటింగులకోసం రాత్రింబవళ్లూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి. అందుకే 'యానిమల్' టీమ్‌తోపాటు అభిమానుల్ని కూడా మిస్ అయ్యాను. ఆ లోటును నా రాబోయే సినిమాలు భర్తీ చేస్తాయని భావిస్తున్నాను. అభిమానుల ప్రేమ ఇచ్చేంత సంతోషం నాకు ఏదీ ఇవ్వదు' అంటూ చెప్పకొచ్చింది రష్మిక మందన్నా..